ఊరూ..వాడ మువ్వన్నెల జెండా రెపరెపలు

78వ స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఊరూ.. వాడ మువ్వన్నెల జెండా రెపరెపలాడింది. ప్రభుత్వ, ప్రైవేటు కార్యాలయాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు త్రివర్ణ పతాకాలను ఎగురవేశారు. ఈ సందర్భంగా స్వాతంత్య్రం కోసం పోరాడిన యోధుల త్యాగాలను స్మరించుకున్నారు. సమరయోధుల ఆశయాల సాధనకు ప్రతి ఒక్కరూ పాటు పడాలని పిలుపునిచ్చారు. ఆయా కార్యక్రమాల్లో ప్రజాప్రతినిధులు, అధికారులు, ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు. పిల్లలు జాతీయ జెండాలతో సందడి చేశారు. పాఠశాలల్లో మిఠాయిలు పంచిపెట్టారు. ఈ సందర్భంగా పలు సేవా కార్యక్రమాలు నిర్వహించారు.

– సాక్షి నెట్‌వర్క్


పార్వతీపురం టౌన్: రెవెన్యూ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న తహసీల్దార్ పి.సోమేశ్వరరావు


పార్వతీపురం టౌన్ : వైఎస్సార్‌సీపీ పట్టణ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న మాజీ ఎమ్మెల్యే జోగారావు


పార్వతీపురం టౌన్: డీఎంఅండ్‌హెచ్‌ఓ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న డీఎంఅండ్‌హెచ్‌ఓ విజయపార్వతి


పార్వతీపురం టౌన్: మున్సిపల్ కార్యాలయం వద్ద జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న ఎమ్మెల్యే బోనెల విజయచంద్ర, చైర్‌పర్సన్ బోను గౌరీశ్వరీ, కమిషనర్ శ్రీనివాస్


పార్వతీపురం టౌన్: జాతీయ పతాకాన్ని ఆవిష్కరిస్తున్న జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి యు.సాయికుమార్


పాచిపెంట: అంబేడ్కర్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులు అర్పిస్తున్న ఎంపీపీ ప్రమీల తదితరులు


మక్కువ: తహసీల్దార్ కార్యాలయంలో జెండా ఆవిష్కరించిన జెడ్పీటీసీ సభ్యులు మావుడి శ్రీనివాసరావు


బలిజిపేట: ఎంపీడీఓ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేసిన ఎంపీపీ నాగమణి


పార్వతీపురం టౌన్: పార్వతీపురం రైల్వేస్టేషన్‌లో జాతీయ పతాకాన్ని ఎగురవేస్తున్న స్టేషన్ సూపరింటెండెంట్ శ్రీనివాసరావు


సాలూరు: బంగారమ్మ కాలనీలో అభయ ఆంజనేయ గ్రంథాలయ కమిటీ ఆధ్వర్యంలో నిర్వహిస్తున్న రక్తదాన శిబిరం


పాచిపెంట: మండల పరిషత్ కార్యాలయం వద్ద స్వాతంత్య్ర దినోత్సవ వేడుకలు


బలిజిపేట రెవెన్యూ కార్యాలయం వద్ద పతాకావిష్కరణ చేసిన తహసీల్దార్ జనార్దనరావు


సీతానగరం: తహసీల్దార్ కార్యాలయం వద్ద జాతీయ జెండాను ఎగురవేస్తున్న తహసీల్దార్ జె.రాములమ్మ


బలిజిపేట సచివాలయం వద్ద స్వాతంత్య్ర సమరయోధులను సత్కరించిన సర్పంచ్ రాఘులత, నాయకులు

క్లుప్తంగా

హెచ్‌సీ సేవలకు సత్కారం


హెచ్‌సీ కృష్ణమూర్తిని సత్కరిస్తున్న దుర్గా మెకానిక్ సేవా సంఘం సభ్యులు

పార్వతీపురం టౌన్: పట్టణ పోలీస్‌స్టేషన్‌లో హెడ్ కానిస్టేబుల్‌గా పని చేస్తున్న కృష్ణమూర్తిని దుర్గా బైక్ మెకానిక్ సేవా సంఘం స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా గురువారం ఘనంగా సత్కరించింది. కార్యక్రమంలో పలువురు మాట్లాడుతూ కృష్ణమూర్తి సేవాభావం నేటి తరానికి ఆదర్శం కావాలన్నారు. ప్రతి నెలా తన వేతనంలో కొంత మొత్తం పేదల కోసం సేవా కార్యక్రమాలు చేపట్టడం అభినందనీయమన్నారు. పేదలకు తన వంతు అండగా నిలవడం గొప్ప విషయమన్నారు. కార్యక్రమంలో సేవా సంఘం సభ్యులు పాల్గొన్నారు.

ఇన్‌చార్జ్ పీఓగా పాలకొండ ఆర్డీఓ

సీతంపేట: ఐటీడీఏ ఇన్‌చార్జ్ ప్రాజెక్ట్ అధికారిగా పాలకొండ ఆర్డీఓ వీవీ రమణను నియమిస్తూ ఉత్తర్వులు జారీ అయ్యాయి. ఇంతవరకు ఇక్కడ పనిచేసిన ఐటీడీఏ పీఓ టి.రాహుల్‌కుమార్ రెడ్డికి పశ్చిమగోదావరి జిల్లా జేసీగా బదిలీ అయిన విషయం తెలిసిందే. ఈ స్థానంలో ఇంతవరకు ఎవరినీ నియమించలేదు. ఈ నేపథ్యంలో ఆర్డీఓకు ఇన్‌చార్జ్ బాధ్యతలు అప్పగించినట్లు ఐటీడీఏ అధికారులు గురువారం తెలిపారు.

మెరుగ్గా రెవెన్యూ సేవలు


సిబ్బందితో సమావేశం నిర్వహిస్తున్న తహసీల్దార్ బాలమురళీకృష్ణ

పాలకొండ: ప్రజలకు రెవెన్యూ సేవలు మరింత మెరుగ్గా అందించాలని తహసీల్దార్ బాల మురళీకృష్ణ అన్నారు. గురువారం స్థానిక రెవెన్యూ కార్యాలయంలో వీఆర్‌ఓలతో సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, ప్రభుత్వ లక్ష్యం మేరకు సేవలు అందించాలని సూచించారు. సిబ్బంది ప్రజలకు అందుబాటులో ఉండాలని ఆదేశించారు. ఆయనతో పాటు డీటీ సన్యాసిరావు, ఆర్‌ఐ పుష్ప ఉన్నారు.

దిగబడిన లారీ


గోతిలో కూరుకుపోయిన లారీ

భామిని: మండలంలోని బిల్లుమడ – నులకజోడు గ్రామాల మధ్య ఏబీ రోడ్డుపై గురువారం ఉదయం ఓ లారీ గోతిలో దిగబడింది. ఒడిశా నుంచి ఇసుకతో వస్తున్న లారీ గోతిలో కూరుకుపోవడంతో రెండువైపులా వాహనాలు నిలిచిపోయాయి. దీంతో గంటల తరబడి ట్రాఫిక్‌కు అంతరాయం ఏర్పడింది.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ

రామభద్రపురం: మండలంలోని ముచ్చర్లవలస ప్రాథమిక పాఠశాలలో విద్యార్థులకు సర్పంచ్ కనిమెరక శంకరరావు తన సొంత డబ్బులు రూ.30 వేలతో వైట్ యూనిఫాం, పెన్నులు, పుస్తకాలు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా హెచ్‌ఎం సుందరి మాట్లాడుతూ శంకరరావు తన సొంత డబ్బులతో విద్యార్థుల కోసం దుస్తులు, నోట్‌బుక్స్ కొనుగోలు చేయడం అభినందనీయమన్నారు. శంకరరావు మాట్లాడుతూ తానూ ఈ పాఠశాలలోనే చదువుకున్నానని, ఇక్కడ చదివేవారంతా పేదల పిల్లలేనని, వారికి సాయం అందించడంలో ఎంతో ఆనందం ఉంటుందన్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు ప్రసన్నకుమార్, లక్ష్మణ పాల్గొన్నారు.

విజేతలకు బహుమతుల ప్రదానం


విద్యార్థులకు బహుమతులు అందిస్తున్న వాసవీక్లబ్ వనితాశక్తి ప్రతినిధులు

రాజాం: మండలంలో బొద్దాం ప్రభుత్వ ప్రాథమిక పాఠశాలలో పంద్రాగస్టు వేడుకలను పురస్కరించుకుని ఇటీవల నిర్వహించిన ఆటల పోటీల్లో విజేతలకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. రాజాం వాసవీక్లబ్ వనితా శక్తి ప్రెసిడెంట్ పాట్నా శ్రీదేవి, కార్యదర్శి ఎం.శిరీష, కోశాధికారి వై.లలిత, తదితరులు విద్యార్థులకు బహుమతులు, ప్రశంసా పత్రాలు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం, గ్రామ పెద్దలు, వాసవీ క్లబ్ వనితాశక్తి సభ్యులు, స్థానిక మహిళలు పాల్గొన్నారు.

బహుమతులు అందజేత


తెర్లాం: విద్యార్థులు బహుమతులు అందజేస్తున్న తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్


తెర్లాం: వెలగవలస హైస్కూల్‌లో విద్యార్థులకు బహుమతులు ప్రదానం చేస్తున్న వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ

తెర్లాం: నేటి చిన్నారులే రేపటి పౌరులని, విద్యార్థులు అన్ని రంగాల్లో రాణించాలని తహసీల్దార్ జి.హేమంత్‌కుమార్, వైస్ ఎంపీపీ చేపేన సత్యనారాయణ, వైఎస్సార్‌సీపీ నాయకుడు గర్భాపు రామారావు అన్నారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా నిర్వహించిన వివిధ పోటీల్లో విజేతలుగా నిలిచిన విద్యార్థులకు గురువారం బహుమతులు ప్రదానం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ విద్యార్థులు చెడు వ్యసనాలకు దూరంగా ఉండాలని, క్రమశిక్షణతో చదువుకుని జీవితంలో ఉన్నత స్థాయికి చేరుకోవాలని ఆకాంక్షించారు.

ఘనంగా జయప్రకాష్ జయంతి


మాజీ ఎమ్మెల్యే జయప్రకాష్ విగ్రహానికి పూలమాల వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మెల్యే బేబీనాయన, మాజీ ఎమ్మెల్యే లక్ష్మునాయుడు

బాడంగి: మాజీ ఎమ్మెల్యే, దివంగత తెంటు జయప్రకాష్ 77వ జయంతిని గురువారం ఘనంగా నిర్వహించారు. ముగడ గ్రామంలోని ఆయన ఇంటి వద్ద భార్య సత్యవతమ్మ, కుమారుడు మాజీ ఎమ్మెల్యే తెంటు లక్ష్మునాయుడు జయప్రకాష్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం అక్కడ నుంచి తెంటువాని చెరువుగట్టు వద్ద ఉన్న ఆయన సమాధి వద్దకు చేరుకుని నివాళులర్పించారు. బొబ్బిలి ఎమ్మెల్యే ఆర్‌వీఎస్‌కేకే రంగారావు(బేబీనాయన) స్థానిక టీడీపీ కార్యాలయంలో జయప్రకాష్ విగ్రహానికి తెంటు లక్ష్మునాయుడుతో కలిసి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో పార్టీ మండల అధ్యక్షుడు తెంటు రవిబాబు, మాజీ ఎంపీపీలు జగన్నాథనాయుడు, బొంతు త్రినాథనాయుడు, పార్టీ సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, కార్యకర్తలు పాల్గొని నివాళులర్పించారు.

సెల్ఫీ పాయింట్‌లో మంత్రి సంధ్యారాణి


సెల్ఫీ ఫొటో దిగిన మంత్రి సంధ్యారాణి


సెల్ఫీఫొటో దిగిన కలెక్టర్ శ్యామ్ ప్రసాద్

పార్వతీపురం: హర్ ఘర్ తిరంగ కార్యక్రమంలో భాగంగా గురువారం కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటుచేసిన సెల్ఫీ పాయింట్, సిగ్నేచర్ పాయింట్ వద్ద మహిళా శిశు సంక్షేమ శాఖామంత్రి గుమ్మడి సంధ్యారాణి, కలెక్టర్ ఎ.శ్యామ్ ప్రసాద్, జాయింట్ కలెక్టర్ ఎస్.ఎస్.శోభిక, ఎస్పీ ఎస్.వి.మాధవరెడ్డి తదితరులు సెల్ఫీలు దిగి, సంతకాలు చేశారు. భారతదేశ ఔన్నత్యాన్ని ఇనుమడింపజేసేందుకు ప్రతి ఒక్కరూ ముందుకు రావాలని పిలుపునిచ్చారు.

పారిశుద్ధ్య కార్మికులకు సత్కారం


పారిశుద్ధ్య కార్మికులను సత్కరిస్తున్న స్థానిక ప్రజాప్రతినిధులు

రేగిడి: మండలంలోని సంకిలి గ్రామ పంచాయతీలో పారిశుద్ధ్య కార్మికులను గురువారం సత్కరించారు. పంచాయతీ కార్యాలయం వద్ద స్వచ్ఛదూత్‌లుగా విధులు నిర్వహిస్తున్న ఆదిరాముడు, ఆదినారాయణ, తవుడు, అసిరమ్మలను సర్పంచ్ బుడుమూరు పట్టాభి, ఎంపీటీసీ మజ్జి శ్రీనివాసరావు, గ్రామ పెద్దలు ఘనంగా సత్కరించి, జ్ఞాపికలు అందించారు. కార్యక్రమంలో రైతు సంఘ నాయకులు నారు జనార్దనరావు, పంచాయతీ కార్యదర్శి, వీఆర్‌ఓ, గ్రామ సచివాలయ ఉద్యోగులు పాల్గొన్నారు.

స్టీల్ ప్లేట్లు వితరణ

రేగిడి: మండలంలోని సంకిలి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు సంకిలి గ్రామానికి చెందిన వారాడ పట్టాభినాయుడు జ్ఞాపకార్థం అతని కుమారుడు వారాడ హరికృష్ణ గురువారం స్టీల్ ప్లేట్లు, గ్లాసులు అందజేశారు. అలాగే పాఠశాలలో మధ్యాహ్న భోజన పథకం నిర్వాహకులకు గ్యాస్ స్టౌను సమకూర్చారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా వాటిని పాఠశాల హెచ్‌ఎం ఎం.రామినాయుడు చేతులమీదుగా విద్యార్థులకు, వంట నిర్వాహకులకు అందజేశారు. కార్యక్రమంలో ఎస్‌ఎంసీ చైర్మన్ జి.సుధీర్, ఎంపీటీసీ సభ్యులు మజ్జి శ్రీనివాసరావు, సర్పంచ్ బుడుమూరు పట్టాభి, తదితరులు పాల్గొన్నారు.

విద్యార్థులకు సన్మానం

వంగర: స్థానిక జెడ్పీ ఉన్నత పాఠశాలలో పదో తరగతి పూర్తిచేసి, ట్రిపుల్ ఐటీలో సీట్లు సాధించిన విద్యార్థులను హెచ్‌ఎం ముద్దాడ రమణమ్మ, ఉపాధ్యాయులు గురువారం సన్మానించారు. పాఠశాల విద్యార్థులు పాలవలస యామిని, రాగోలు శివ, సతిపిడకల మౌనిక పదో తరగతిలో ఉత్తమ ప్రతిభ కనబరిచి ట్రిపుల్ ఐటీలో ప్రవేశాలు పొందారు. యామినికి రూ.5 వేలు, శివకు రూ.3 వేలు, మౌనికకు రూ.2 వేలు చొప్పున నగదు ప్రోత్సాహకాన్ని ఉపాధ్యాయుడు కాంబోతుల రమణ అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు, సిబ్బంది పాల్గొన్నారు.

నేడు విద్యుత్ సరఫరా నిలిపివేత..

సీతంపేట: దోనుబాయి విద్యుత్ సబ్‌స్టేషన్ పరిధిలో మెయింటినెన్స్ పనులు చేపట్టనున్న నేపథ్యంలో పలు గ్రామాల్లో శుక్రవారం విద్యుత్ సరఫరా నిలిపివేయనున్నట్లు ట్రాన్స్‌కో ఈఈ గోపాలకృష్ణమూర్తి, ఏఈ నీలిమ గురువారం ఒక ప్రకటనలో తెలిపారు. ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు వరకు సరఫరా ఉండదని, వినియోగదారులు సహకరించాలని పేర్కొన్నారు.

ప్రతిభావంతులకు నగదు పారితోషికం

రాజాం: పట్టణంలోని డోలపేట జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో గత విద్యాసంవత్సరంలో పదోతరగతిలో ఉత్తమ ఫలితాలు సాధించిన విద్యార్థులకు రాజాంకు చెందిన ఎం.ఎస్ ఫౌండేషన్ ప్రతినిధులు నగదు ప్రోత్సాహకాలు అందజేశారు. స్వాతంత్య్ర దినోత్సవం సందర్భంగా ఫౌండేషన్ ప్రతినిధులు మీసాల మనోజ్‌కుమార్, మీసాల శ్రావణ్‌కుమార్‌లు పదో తరగతిలో ప్రథమ స్థానంలో నిలిచిన విద్యార్థిని ఎ.శ్రావణికి రూ.10 వేలు, ద్వితీయ స్థానంలో నిలిచిన డి.వివేక్‌కి రూ.5 వేలు, తృతీయ స్థానంలో నిలిచిన ఎ.జ్యోత్స్నకు రూ.3 వేలు నగదు ప్రోత్సాహకాన్ని అందజేశారు.

వీరితో పాటు 550 మార్కులకు పైగా సాధించిన విద్యార్థులకు రూ.2 వేలు చొప్పున, 500 మార్కులు సాధించిన విద్యార్థులకు రూ.1000 చొప్పున హెచ్‌ఎం ఆర్‌వీజీ మురళీకృష్ణ చేతులమీదుగా అందజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఉపాధ్యాయులు లావేటి గోవిందరావు, పి.వీరన్నాయుడు, ఎ.స్వామిబాబు, జీవీ రమణ, కె.సత్యంనాయుడు, ధనలక్ష్మి, సునీత, హైమావతి, రేణుక, డి.రామచంద్రినాయుడు, గేదెల రవి, జేసీఎస్ కన్వీనర్ పాలవలస రాజగోపాలనాయుడు, గ్రామస్తులు పాల్గొన్నారు.


ప్రతిభా విద్యార్థులకు నగదు పారితోషికాన్ని అందజేస్తున్న హెచ్‌ఎం, ఎం.ఎస్.ఫౌండేషన్ ప్రతినిధులు